5th November 1952] [Mr. Speaker]

of 28 members to consider the Tanjore Tenants and Pannaiyal Protection Bill, 1952 (19 members from the Assembly and 9 members from the Council) with instructions to the Committee to submit its report to this House on or before the 22nd November 1952 and that the following Members of this House be selected to serve on such a Joint Select Committee:—

(1) The Hon. Sri C. Subramaniam.
(2) ,, M. A. Manickavelu Naicker.
(3) ,, K. P. Kuttikrishnan Nayar.
(4) Sri K. Rajaram.
(5) ,, C. Muthiah Pillai.
(6) ,, G. Narayanaswamy Naidu.
(7) ,, Y. Manjaya Shetty.
(8) Janab Kunhi Mohamed Shafee.
(9) Sri V. S. Sivaprakasam.
(10) ,, L. Lakshmana Das.
(11) ,, T. Viswanatham.
(12) ,, C. Kandaswami.
(13) ,, P. Venkateswarlu.
(14) ,, S. Swayamprakasam.
(15) ,, V. Gopala Gounder.
(16) ,, T. Lakshminarayana Reddi.
(17) ,, K. R. Nallasivam.
(18) ,, V. P. Pundarikakshacharyulu.
(19) ,, V. Balakrishnan.'

"Now, the motion as well as the amendment are before the House."

IV.—PROGRAMME OF BUSINESS OF THE HOUSE.

SRI T. VISWANATHAM:—"Sir, I request the Hon. the Leader of the House to give the programme of this House for the information of the Members."

* THE HON. SRI C. SUBRAMANIAM:—"Sir, as desired by the House, we have referred the Tanjore Tenants and Pannaiyal Protection Bill, 1952, to a Joint Select Committee. As the Council has been summoned to meet on the 17th instant, the earliest time by which we will be getting the Members of the Council nominated for the Joint Select Committee will be 17th. We would require at least 3 or 4 days to submit the report and that is why we have fixed 22nd as the last date for submission of the report by the Joint Select Committee. In consultation with the leaders of parties and also the Members of various groups, we have come to a decision that the Assembly should adjourn on the 7th instant and reassemble on the 24th instant. I hope it will suit the convenience of all the Members."

[5th November 1952

SRI C. V. K. RAO :—" On a point of information, Sir, I would like to know what the Leader of the House has decided in regard to the debate on the critical food situation in the State."

MR. SPEAKER :—" The Hon. the Leader of the House will settle it with the hon. the Leader of the Opposition and the House will be informed of that."

III.—GOVERNMENT BILLS—*cont.*

(1) THE TANJORE TENANTS AND PANNAIYAL PROTECTION BILL, 1952—*cont.*

3-10 p.m. SRI C. V. K. RAO :—" అధ్యక్షా, తంజావూరు కౌలుదార్ల రక్షణ బిల్లును సెలెక్టు కమిటీకి పంపుటకుగాను ప్రతిపక్ష నాయకులు ప్రతిపాదించిన సవరణ తీర్మానాన్ని బలపరుస్తున్నాను. సూత్రప్రాయంగా ఈ బిల్లు ముఖ్యోద్దేశాలను నేను ఆమోదిస్తున్నాను. నేడు తంజావూరు జిల్లాలో ప్రభుత్వం ఏ పరిస్థితులనైతే ఎదుర్కొవలసివచ్చిందో అట్టి పరిస్థితులు రాష్ట్రమందంతటా ఉన్నాయని ప్రభుత్వంవారు గుర్తించగోర్తాను. తంజావూరులోవలెనే ఇతర ప్రాంతాలలోకూడా కౌలుదార్లు భూస్వాముల దౌర్జన్యాలకు గురికావలసివస్తోంది. వ్యవసాయానికి ముఖ్య పంగుదారైన రైతుకు ప్రాధాన్యమీయని దేశం పురోభివృద్ధిగాంచదు. కౌలుదారీ సమస్య పరిష్కారమైన నాడే అధికోత్పత్తికి ఆస్కారముంటుంది. అప్పుడే కరువు కాటకాలతో అలమటిస్తున్న ప్రజా బాహుళ్యాన్ని ఈ ప్రభుత్వం ఆదుకొనగల్గుతుంది. కనీసం తంజావూరు జిల్లాలోని కౌలుదార్లకు, కూలీలకు రక్షణ కల్పించే నిమిత్తం ఈ బిల్లును తెచ్చినందుకు ఒక వంక సంతోషపడుతున్నా వేరొక వంక ఆశాభంగాన్నే పొందినామని చెప్పవలసి ఉన్నది. తంజావూరు జిల్లాలో ఇట్టి శాసనం చేయబడుతుందని విన్నంతనే ఇతర ప్రాంతాలలోని భూస్వాములు కౌలుదార్లను తొలగించటానికి ప్రయత్నిస్తున్నారు. ఎన్నో సందర్భాలలో అమాయకులైన రైతులు తొలగింపబడ్డారుకూడా. ఇట్టి పరిస్థితులలో కాలాన్ని వ్యయపరచడం సమంజసంకాదు. ఆరోజు కారోజు వ్యవధి కలిగిన కొలది, భూస్వాముల దౌర్జన్యాలు, అక్రమ చర్యలు హెచ్చు పెరిగిపోతాయి. అనతి కాలంలో సమగ్రమైన శాసనాన్ని అమలు జరుపకపోయినట్లైతే రైతు లోకం క్లిష్టపరిస్థితులను ఎదుర్కొనవలసివస్తుంది. ఈ సందిగ్ధ పరిస్థితులను తొలగించి వ్యవసాయదారునకు న్యాయం కలుగజేయడం ప్రభుత్వ కనీస ధర్మం. ఈ సదభిప్రాయంతోనే విశ్వనాథంగారు బిల్లును సెలెక్టు కమిటీకి పంపమనికోరారు. ప్రభుత్వంవారు ఈ సూచనను ఆమోదించ దలచడంకూడా ముదావహం.

" ఈ ప్రభుత్వం భూస్వాముల ప్రభుత్వంగాను, భూస్వామ్య విధానానికి దోహదమిచ్చే ప్రభుత్వంగాను, కార్మిక కర్షకుల దోపిడిని అరికట్టజాలని ప్రభుత్వంగాను ఎప్పటికప్పుడు విమర్శిస్తూనేవున్నాము. తంజావూరు కౌలుదార్ల రక్షణ విషయంలోకూడా ఈ లక్షణాలే గోచరిస్తున్నాయి. ప్రజలను మభ్యపెట్టే నిమిత్తం ఏవో కొన్ని సదుపాయాలను చేస్తున్నామంటున్నారు. కాని వాస్తవ పరిస్థితులేమిటి? తంజావూరు కౌలు రక్షణ ఆర్డినెన్సులో ఏ విషయాలు, ఏ లక్షణాలు ద్యోతకమవుతున్నాయి విమర్శించి చూచినట్లైతే ప్రభుత్వం భూస్వాములపై మొగ్గు చూపుతోందని వ్యక్తమౌతోంది. రెక్కలు ముక్కలు చేసుకొని రాత్రనక పగలనక కష్టించి పనిచేసేవాడు రైతు. అట్టి వానికి ఫలసాయంలో యిచ్చిన వాటా ఎంత? కడుపులో నీళ్లు కదలకుండా కూర్చొనే భూస్వామికి సంక్రమించేదెంత? ఈ విషయాలు ప్రభుత్వ దృష్టిని